విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



కలువాయి మండలం అరుంధతీయుల సమస్యలపై పోలీసులు స్పందించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కలువాయి మండలం ఎస్సీ కాలనీ అనంతసాగరం మండలం ఇనగలూరు గ్రామ అరుంధతీయులు ఎస్సీలు వారి సమస్యల పైన పోలీసు వారు స్పందించాలని, బాధితులకు అండగా నిలిచిన నాయకులు సంతపేట సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ అరుంధతి తెగ ఎస్సీ కులం కు చెందిన వారు గత సంవత్సరం 3-12-2022 తేదీన కడప జిల్లా కోడూరు మండలంలోని మేక వారి పల్లి, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి వద్ద ఇటుక తయారీ పనికి దాదాపు 16 మంది ఈ ఎస్సీలు అరుంధతీలు వెళ్లారు. వెయ్యి ఇటుక కోస్తే 700 రూపాయలు వంతన కూలి ఇచ్చేవారు దాని ప్రకారం ఇద్దరు కలిపి అడ్వాన్స్ కింద 70 వేలు ఇచ్చారని, అందరూ కలిసి దాదాపు 5 లక్షల ఇటుక తయారు చేయగా వాటిని లెక్కలో రాయగా అప్పటి నుండి ఇద్దరికీ కలిపి వారానికి కేవలం 100 రూపాయలు ఖర్చులు నిమిత్తం ఇచ్చేవాళ్లని, వీళ్ళకి ఆరోగ్యం బాగాలేకపోయినా నిర్బంధించి రాత్రి రెండు నుండి మరుసటి రోజు 9 వరకు వెట్టి చాకిరి చేస్తుంటే వీళ్ల తట్టుకోలేక తీసుకున్న అడ్వాన్సు తిరిగి ఇచ్చేస్తామని చెప్తే తీసుకున్న డబ్బులు కంటే డబుల్ ఇవ్వాలని అంటే 1,40,000 కట్టాలని వీరిని బెదిరించారని 'మేము డబ్బులు ఇచ్చే ఇస్తామని చెప్తే మమ్మల్ని నిర్బంధించి మా చేత నానా పెట్టి చాకిరి చేయించేవారని, మా చేత బలవంతంగా 50 రూపాయల అగ్రిమెంట్ బాండ్ పేపర్ల పైన మూడు లక్షల పదివేల రూపాయలు మేము బాకీ ఉన్నట్టు మా చేత బెదిరించి సంతకాలు చేయించారు.. ఈ మొత్తం డబ్బు కడితేనే మిమ్మల్ని వదిలేస్తామని చిన్న పిల్లలతో సహా కనికరం లేకుండా పనులు చేయించారు.. మేము ఈ బాధలు తట్టుకోలేక రాత్రి 11 గంటలకు అక్కడి నుండి పారిపోయి వచ్చే సాము.. మమ్మల్ని చంపుతామని మా ఇల్లు వద్ద చంపడానికి తిరుగు తున్నారు' అని బాధితులు తమ కు తెలిపారన్నారు.

నెల్లూ రు జిల్లా ఎస్పీ సమస్య పైస్పందించి విచారణ జరిపి దోషులపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, యాట సీనయ్య, మున్నా, శేఖర్, బాధితులు శ్రీనివాసులు, గంగమ్మ, కాకి మరియమ్మ, కలువాయమ్మ, కాకి కల్పన, ప్రసాద్, కాకుమరి చంటి, వెంగమ్మ, పెంచల ప్రసాద్, కాకి సావిత్రమ్మ, కాకి కళ్యాణి పాల్గొన్నారు.

16న సిపిఐ బృందం సోమశిల ప్రాజెక్టు పరిశీలన

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాక

విశాలాంధ్ర -బ్యూరో నెల్లూరు: సోమశిల ప్రాజెక్టు సందర్శ నార్థం జిల్లాకు రానున్నారు ఈనెల 6వ తేదీ ఉదయం 9.30 నిమిషా లకు మదనపల్లి నుండి హంద్రీ-నీవా ప్రాజెక్టును పరిశీలిస్తారు. అనంతరం అక్కడనుండి బయలుదేరి కర కంబాడి మీదుగా నాలుగు గంటలకు సోమశిల చేరు కుంటారు. అక్కడ ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం మార్కాపురానికి బయలుదేరి వెళతారని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మంగళవారం నెల్లూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్ యాట, సీనయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ ఎస్.కె మున్నా పాల్గొన్నారు.

సైకిల్ తొక్కడం వల్ల వ్యాధులు దూరం

విశాలాంధ్ర -కొండాపురం: మండలం ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కి వ్యాధుల నుండి విముక్తి పొందాలని కొండా పురం వైద్యాధికారి నసీరుద్దీన్ తెలిపారు. మంగళవారం ప్రభుత్వ వైద్యశాల నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి సైకిల్ తొక్కడం అలవాటు చేసుకోవాలన్నారు. సైకిల్ తొక్కడం వల్ల వివిధ రకాలైన వ్యాధుల నుండి కాపాడుకోవచ్చు అన్నారు. గుండె జబ్బులు, క్యాన్సర్, తదితర వ్యాధులు సైకిల్ తొక్కడం వల్ల మీ దరిచేరవన్నారు. శరీరంలో ఉండే చెడు కొవ్వును తగ్గించు కోవచ్చన్నారు. అనంతరం పలు విషయాలపై వివరించారు. అనంతరం మెయిన్ రోడ్డు వెంబడి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అంటూ పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ పద్మావతి, సూపర్వైజర్స్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమణ కాకుండా చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- లింగసముద్రం :మండలంలోని పలు గ్రామా లలో ప్రభుత్వ భూము లు ఆక్రమణలకు గురి కాకుం డా చర్యలు చేపట్టాలని కందు కూరు శాసనసభ్యులు మాను గుంట మహీధర్‌రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వ భూముల ఆక్రమణ గురి కాకుండా చూడాలని ఆక్రమణ దారులను గుర్తించి ఖాళీ చేయించి చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ఎం.వి. కె. సుధాకర్ రావు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రానికి అండగా నిలుస్తానని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా పొదిలి లో ఆయన పలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఆయా పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపక మిత్రులను కలుసుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో సహాయ, సహకారాలు అందించాలని కోరారు.ప్రస్తుతం ఉపాధ్యాయులు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని.. త్వరలో వాటన్నింటికి పరిష్కారం లభించేలా కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డిని అభినందించి తమ సంపూర్ణ మద్దతు తెలియ జేసారు. ఉపాధ్యాయుడిగా తనకు ఉపాధ్యాయుల సమస్యలు ఏమిటో తెలుసని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయులకు సేవచేసే అవకాశం భగవంతుడు ఇచ్చిన అదృష్టం గా భావించి 6 సంవత్స రాల పాటు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవాలం దిస్తానని తెలిపారు. ఇప్పటికే తాను చేసిన కృషి ఫలితంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకు లకు12 నెలలు వేతనా లు ఇచ్చేలా ప్రభుత్వం జీఓవిడుదల చేసిందన్నారు. కె జి బి వి పాఠశాలల్లో ఒప్పంద ఉద్యోగులకు 23 శాతం జీతాలు పెంచు తున్న ట్లుగా ప్రభుత్వం నిర్ణయం తీసు కోవడం కూడా తమ విజయమేనని ఆయన పేర్కొన్నారు.

సీఎం జగన్ రెడ్డి సమీక్షలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ కి వచ్చింది సున్నా మార్కులు: జనసేన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయ కులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 274వ రోజున 47వ డివిజన్ సంతపేటలోని గుప్తా పార్క్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఒకప్రక్క ఎమ్మెల్యేలు గడప గడపకు తిరిగి తాము చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తేనే వారు మళ్ళీ గెలుస్తారని సీఎం జగన్ రెడ్డి గారు చెప్తుంటే మరోపక్క నెల్లూరు సిటీ నియోజక వర్గంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా నెగ్గి, ఒకసారి మంత్రిగా పనిచేసిన అనిల్ కుమార్ యాదవ్ మాత్రం తన ముఖం చూసి ఎవరూ ఓటు వేయరని, తనకంత సీన్ లేదని బహిరంగంగా తెల్పుతూ తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. అనిల్ కుమార్ యాదవ్ నగరానికి సంబంధించి ఏమైనా అభివృద్ధి చేసుంటే కదా గడప గడపకు వెళ్ళి చెప్పుకోవడానికి అని దుయ్యబట్టారు. మూడు కాలువల బినామీ కాంట్రాక్టు కోసం పేదల ఇళ్ళను కూడా పగలగొట్టి వందల కోట్లు దోచుకోవడంతో నెల్లూరు సిటీ నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిపోయిందని, అందుకే సీఎం జగన్ రెడ్డి సమీక్షలో అనిల్ కుమార్ యాదవ్ కి సున్నా మార్కులు వచ్చాయని అన్నారు. నియోజకవర్గంలో బలమైన శక్తిగా జనసేన పార్టీ మారిందని, పవన్ కళ్యాణ్ గారిపై నగర ప్రజలు అపూర్వ అభిమానాన్ని చూపుతున్నారని, ప్రజలందరి ఆశీస్సులతో ఎన్నికలు ఎప్పుడు జరిగినా గెలవబోయేది తామేనని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి అప్పలరాజును కలిసిన ఆఫ్కాఫ్ ఛైర్మన్

విశాలాంధ్ర- నెల్లూరు: నెల్లూరు కు చెందిన రాష్ట్ర ఆఫ్కాఫ్ ఛైర్మన్ కొండూరు అనిల్ బాబు, విజయవాడ లోని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి సిదిరి అప్పల రాజు ను మర్యాద పూర్వకంగా కలుసుకొని, శాలువా కప్పి సత్కరించారు. అనంతరం అక్కడ జరిగే పెద్దింటి అమ్మ, జాతర మహోత్సవం ఆహ్వానగోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మత్స్య కార కార్పొరేషన్ చైర్మన్, విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ సమన్వయకర్త కోలా గురువులు, వడ్డెర కార్పొరేషన్ చేయిర్ పర్సన్ గాయత్రి, డైరెక్టర్లు, చోడి పల్లి శ్రీనివాస్, మైల పల్లి నరసింహులు పాల్గొన్నారు.

మూడు రకాల పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: కలెక్టర్ వారి క్యాంపు కార్యా లయంలో రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఆర్థిక అక్షరా స్యత అవగాహనపై రూపొం దించిన మూడు రకాల పోస్టర్లను కలెక్టర్ చక్రధర్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ జోగా రావు, స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజరు శ్రీనివాస్, ఎల్.డి.ఎం శ్రీకాంత్ ప్రదీప్ కుమార్, నాబార్డు డిడిఎం రవి సింగ్, ఎపిజిబి రీజనల్ మేనేజర్ శైలేంద్ర నాథ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆర్థిక ప్రణాళికలు పాటించండి

జిల్లా కో ఆర్డినేటర్ రవిశంకర్

విశాలాంధ్ర - నెల్లూరు: ప్రతి రైతు కు ఆర్థిక ప్రణాళిక లు ఎంతో దోహద పడతా యని ఫైనాన్సియల్ లిట్రసి, జిల్లా కో ఆర్డినేటర్ రవిశంకర్ అన్నారు. కోవూరు లోని శాంతి నగర్ లో ఉన్న పీఎసిఎస్ సమావేశంలో మంగళవారం రైతు ఖాతా దారులకు ఆర్థిక అక్ష రాస్యత పై రిజర్వు బ్యాంకు సూచనలు మేరకు అవగాహన కల్పించారు. ఖాతా దారులు నియంత్రణ సమస్యలు నుంచి మాత్రమే రుణాలు పొందాలన్నారు. ఏపీ వై, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజనా వంటి పథకం లపై అవగాహన తో పాటు, డిజి టల్ బ్యాంకింగ్ సేవలు పూర్తిగా తెలుసు కోవాలని అన్నారు. పీఎసిఎస్ ద్వారా అందిస్తున్న సేవలను చైర్మెన్ మల్లికార్జున్ రెడ్డి వివరించారు. ఈ శాఖలో ఇప్పటికే 3కోట్ల రూపాయలు వరకు బంగారు ద్వారా రుణాలను ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎండిసిసి బ్యాంకు మేనేజర్, సుధాకర్, సీఈవో గోవర్ధన్ రెడ్డి రైతుఖాతా దారులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్టానికి'

విశాలాంధ్ర- నెల్లూరు: ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు సూచనలతో మండలంలోని నాగసముద్రం గ్రామంలో మంగళవారం ఇదేం కర్మ మన రాష్టానికి కార్యక్రమాన్ని మండల టీడీపీ కన్వీనర్ బిజ్జం క్రిష్ణా రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలు సమస్యలతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలన పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని చంద్రబాబు నాయుడు పరిపాలన తిరిగి కోరుకుంటూన్నారని ఆయన తెలిపారు. అభివృద్ధి గురించి ఎవరైనా మాట్లాడితే భయపెట్టి కేసులు పెడుతున్నారని మరోసారి వైసీపీ ఓటు వేస్తే గ్రామాలను వదిలి పెట్టి వలసలు పోవాల్సిన పరిస్థితి వస్తుందని గత ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండిం టిని చంద్రబాబు పరుగులు పెట్టించారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తిని ఓడించి తప్పు చేశామనే భావన ప్రజల్లో ఉందన్నారు.ఈ సారి టీడీపీని అశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లు చీమల తాతయ్య, కల్లూరి చంద్రమౌళి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్వర్ణ కొండయ్య, పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి బొగ్గవరపు వేణు,కాకు మహేష్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహన తనిఖీ చేసిన సిఐ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు నుండి రాజంపేట మైన్ రోడ్డు లో ఫారేస్ట్ తనిఖీ కేంద్రం వద్ద రాపూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు,ఎస్ ఐ క్రాంతి కుమార్ సిబ్బందితో వా హన తనిఖీలు నిర్వహించారు.

ప్రత్యామ్యాయం లేకుండా ఇల్లు తొలగిస్తే ఊరుకోం: టిడిపి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 'నిరుపేదల పై కక్ష సాధింపు చర్యలకు దిగొద్దు.. గచ్చు కాలువ వాసులకు అన్యాయం చేస్తే ఊరుకోను. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వారిని ఇబ్బంది పెట్టొద్దు. ప్రత్యామ్యాయం చూపకుండా గచ్చు కాలువ ప్రాంతం లోని ఇల్లు తొలగిస్తే చూస్తూ ఊరుకోనేనీ.. బాధితులతో కలిసి ఆందోళన చేస్తాం' అని టిడిపి నెల్లూరు సిటి ఇంచార్జీ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు. నోటీసులు ఇవ్వకుండా వేరే చోట స్థలం చూపకుండా ఎలా తొలగిస్తారని ఆయన ప్రశ్నించారు. ఇల్లు ఖాళీ చేయాలని సచివాలయ ఉద్యోగులు కాలనీ వాసులకు చెప్పడంతో దీంతో వారు కోటంరెడ్డి నీ ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న కూటం ఒకటి హుటాహుటిన సంఘటన స్థలం చేరుకున్నారు. సిటీ ఇంచార్జీ కోటంరెడ్డి అధికారులతో మాట్లా డారు. రోడ్డు విస్తరణ సాకుతో ఇల్లు తొలగిస్తే తీవ్ర పరిణామాలు ఉంటా యని హెచ్చరించారు. వేరే చోట స్థలం చూపించి ఇల్లు కట్టుకునేందుకు వారికి ప్రభుత్వం నుంచి సాయం ఇప్పించిన తర్వత మాత్రమే ఇల్లు తొలగించాలన్నారు. బాధితులకు తామంతా అండగా ఉంటామని తెలిపారు. ఎన్నికల్లో గెలిపించుకునేందుకు నువ్వు ఇచ్చిన హామీ మరిచి పోయావా? అని కోటంరెడ్డి అనిల్ ను ఉద్దేశిం చి ప్రశ్నిం చారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు తంబీ సుజన్ కుమార్, పుట్ట అజయ్ రెడ్డి,ఎద్దు మహేష్, సురేంద్ర, సుశీలమ్మ, లత, రాజ్య లక్ష్మి, చిరంజీవి, లోకేష్, అనిల్, కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే అభివృద్ధి: మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర -విడవలూరు: మండల కేంద్రమైన విడవలూరులో టిడిపి మండల కన్వీనర్ చెముకుల శ్రీనివాసులు స్వగృహంలో టిడిపి మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా పనిచేసిన క్రమంలో కోట్ల రూపాయలతో విడవలూ రు మండలంను అభివృద్ధి చేశానన్నారు. రాజుపాలెం నుండి విడవ లూరు వరకు డబల్ రోడ్డు, పద్మనాభ సత్రం నుండి గాదెలదిన్నె వరకు డబల్ రోడ్డు, ఇనమడుగు నుండి ముదివర్తి వరకు డబల్ రోడ్లు వేయించామన్నారు. మండలంలోని మత్స్యకార గ్రామాలలో సిసి రోడ్లు వేయించిన ఘనత కూడా టిడిపి ది అన్నారు. ప్రస్తుతం కోవూరు నియోజక వర్గంలో ప్రస్తుతం ఇసుక, గ్రావెల్ మాఫియా రాజ్యామే ఒలుతోందన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో పోలంరెడ్డి దినేష్ రెడ్డిని ప్రజలు తమ ఓటు ద్వారా ఆశీర్వదించాలని కోరారు. కొవూరు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ దినేష్ రెడ్డి మాట్లాడుతూ, అధికార ప్రభుత్వం పాదయాత్రలో నిరుద్యోగులైన యువతీ యువ కులకు లక్ష ఉద్యోగాలు ఇప్పిస్తామని హామీలు నెరవేర్చకుండా మోసం చేసింది అన్నారు. ఉద్యోగులకు టిడిపి ప్రభుత్వం హయాంలో ఒకటవ తారీఖునే జీతాలు తీసుకునే వెసులుబాటు కలిగించింది, దీనికి భిన్నంగా గత ప్రభుత్వం 20వ తారీకు వచ్చినా కూడా జీతాలు చెల్లించలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ క్రమంలోనే పలు కంపెనీలు వచ్చి వెనుతిరిగాయన్నారు. ప్రస్తుతం జరగబోతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా కంచర్ల శ్రీకాంత్ పోటీ చేస్తున్నా రని ఆయనకు మేధావులు ఎడ్యుకేటర్లు తమ ఓట్లు రూపాన విజ యాన్ని అందించాలని కోరారు.ఈ కార్యకర్తలసమావేశంలో మండల టిడిపి కన్వీనర్ చెముకుల శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, నాయకులు ఇమామ్ భాష, వరదా రెడ్డి, సత్యం రెడ్డి, శేషయ్య,పాపారావు, కామేశ్వరమ్మ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో దోషులను తేల్చాలి: టిడిపి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో దోషులను తేల్చా లని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, ఉదయగిరి నియోజకవర్గం నాయకులు పి.చంచల బాబు యాదవ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జగనాసుర పాలన సాగుతుందని, ప్రజలంతా ఎన్నికలు ఎప్పుడెప్పుడు వస్తాయా అంటూ ఎదురు చూస్తున్నారని, రాబోయేది టిడిపి ప్రభుత్వమేనని ఆయన అన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో జగనాసుర రక్త చరిత్ర వాల్పోస్టర్లను మండల టిడిపి నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ యువనేత నారా లోకేష్ చేస్తున్న యువగళం పాద యాత్రను రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగున ఆటంకాలు కల్పిస్తుంది అన్నారు. లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే చూసి ఓర్వలేకనే వైసీపీ ప్రభుత్వం పోలీసులు చేత పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు ఇదేవిధంగా ఉండి ఉంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైయస్ షర్మిలలు రాష్ట్రంలో పాదయాత్ర చేసేవారా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు వంటేరు జయచంద్ర రెడ్డి, కాకి ప్రసాద రావు, పూనూరు భాస్కర్ రెడ్డి, పచ్చ పెంచలనాయుడు, మందపల్లి మాలాద్రి, ఏగూరిరఘు, మాదిరెడి సుబ్బారెడ్డి, మునగాల వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల నాయకుల మధ్య వాగ్వాదం

ఒకరి కత్తిపోటు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: గత మూడు రోజులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత సమీర్ ఖాన్, జాతీయస్థాయిలో పేరుపొందిన మరో ముస్లిం మైనార్టీల పార్టీ నాయకుడు మధ్య తీవ్రస్థాయిలో సోషల్ మీడియాలో వాగ్వాదం సోషల్ మీడియాలో సవాళ్లు ప్రతి సవాళ్లతో హెూరు,అనేక అంశాలకు సంబంధించి విభిన్న వాదనలు, సవాళ్లుసోషల్ మీడియాలో వివాదం చిలికి చిలికి గాలివానగా మారి దాడులు చేసుకున్న పరిస్థితి బారాషాహిద్ దర్గా వద్ద తలపడిన ముస్లిం మైనార్టీల నేతలు.సోషల్ మీడియాలో చిలికి చిలికి గాలి వానగా మారిన గొడవల నేపథ్యంలో వైసిపి నేత సమీర్ ఖాన్ కు రెండు కత్తిపోట్లు తగిలాయి. పోలీసుల అదుపులో సయ్యద్ సమి, సమీర్ ఖాన్ పై దాడి చేసిన ఘటనలో నిందితు లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

దివ్యాంగులకు నిత్యావసర సరుకులు, నగదు వితరణ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని కొత్త శివాలయం సమీపంలో నివాసం ఉంటూ ప్రమాదానికి గురై మంచానికే పరిమితమైన ఆటో డ్రైవర్ శ్రీను కి, అలాగే ముసునూరు గిరిజన కాలనీలోని పుట్టు దివ్యాంగులు అంకమ్మరావు, శ్రీను లకు సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో నెలకు సరిపడా నిత్యా వసర సరుకులు, బియ్యం, మందుల ఖర్చులకై రూ.1,000 నగదును సంస్థ అధ్యక్షుడు సురేంద్ర మంగళవారం అందజే శారు. పట్టణానికి చెందిన నల్లపరెడ్డి సాయి సౌమ్య రెడ్డి, ప్రవీణ్ దంపతుల కుమార్తె చిన్నారి బేబీ హన్విక మైర మొదటి పుట్టిన రోజు సందర్భంగా ఈ వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా

సంస్థ వ్యవస్థాపక అధ్యక్షు డు సురేంద్ర మాటా డుతూ హాన్విక మైర మొ దటి పుట్టినరోజు సంద ర్భం గా నిరుపేద దివ్యాం గులకు నెలకు సరిపడా నిత్యవసరకులు అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు అభినందనలు తెలియ జేశారు. దివ్యాంగులు మాట్లాడుతూ తాము పడుతున్న కష్టాలను చూసి మాకు సంయుక్త సేవా సంస్థ ద్వారా సహాయం అందజేసిన దాతలు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు

- ఉత్సాహంగా పాల్గొన్న 100 మంది విద్యార్థులు

విశాలాంధ్ర - కావలి : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక రెడ్ క్రాస్ భవనంలో మంగళవారం వక్తృత్వ పోటీలు ఘనంగా నిర్వహించారు. జాతీయసైన్స్ దినోత్సవ పోటీలలో భాగంగా "శాస్త్రీయ దృక్పథం మానవ ప్రగతికి సోపానం" అనే అంశం మీద జూనియర్లకు "విజ్ఞానశాస్త్ర పరంగా మానవుడు దాటిన మైలురాళ్లు -సాధించిన విజయాలు" అంశం మీద సీనియర్లకు వక్తృత్వపోటీలు నిర్వహించారు. వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ వక్తృత్వ పోటీలను తమ సందేశంతో ప్రారంభించారు. తరతరాలుగా మానవప్రగతిలో విజ్ఞానశాస్త్రం పోషించిన పాత్రను వివరించి, మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ దృక్పథం పెంపెందేందుకే ఈ పోటీలను జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్నదన్నారు. 47 మంది జూనియర్లు, 53 మంది సీనియర్లు 19 పాఠశాలల నుండి పాల్గొన్నారని సెక్రటరీ హరనాధ్ తెలిపారు. న్యాయనిర్ణేతలు ఇచ్చిన మార్కుల ఆధా రంగా విజేతలను గెలుపొందిన పాఠశాలలకు తెలుపుతామని, విద్యార్థుల్లో సామాజిక పరిజ్ఞానం కొరవడటం పోటీలో వారు మాట్లాడిన విధానం తెలియజేసిందని, బుకిష్ నాలెడ్జ్- బట్టీయం విధానాలు శాస్త్రీయతను పెంచవనీ "చెకుముకి" వంటి పుస్తకాలను, విస్తార విస్తృత పఠనాలను విద్యార్థులు అలవ రచుకునేలా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు అలవాటు చేస్తేనే ప్రతిభావంతులౌతారని సి.శారద, ఖాదర్ బాషా,

హరినారపరెడ్డి, కార్యక్రమంలో పాల్గొన్న జనవిజ్ఞాన వేదిక బాధ్యులు ఏ. రమణయ్య , వెంకయ్య తదితరులు తెలియ జేశారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు "కాలుష్య కారకాల నివారణ ఆరోగ్యకర జీవనానికి మూలం" అనే అంశం మీద సీనియర్లకు, "మతంకన్నా మానవత్వం మిన్న" అంశంపై జూనియర్లకు చిత్రలేఖన పోటీ ఉంటుందని, విశేషంగా విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదు: టీడీపీ

విశాలాంధ్ర - కావలి : రాష్ట్ర ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అన్నారు. మంగళవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాలేపాటి మాట్లాడుతూ జగనాసుర రక్తచరిత్రను వెల్లడించారు. వివేకాను అతి క్రూరంగా గొడ్డలితో నరికి హత్య చేసిన సంఘటన జరిగి నాలుగు సంవత్సరాల కాలమైనా ఇప్పటికీ నిందితులను ఎందుకు శిక్షించలేదో అర్థం కావడం లేదన్నారు. వివేకా హత్య జరిగిన రాత్రి మూడు గంటల సమయంలో పిఏ నవీన్ సమక్షంలో నువ్వు, నీ భార్య అవినాష్ రెడ్డితో మాట్లాడింది వాస్తవమా కాదా అని ప్రశ్నించారు? నీలో నిజాయితీ ఉంటే కాల్ డేటాను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వివేకా హత్య కేసులో సిబిఐ ఎంక్వయిరీ అడిగింది జగన్ కదా? మరి ఎందుకు ఇప్పుడు ఎంక్వయిరీని పక్కన పెట్టారు? ఈ సందే హాలతోనే అసలు నేరస్తులు ఎవరో ప్రజలకు అర్థమవుతుందని తెలిపారు. ఈ హత్యా రాజకీయాలు పోవా లంటే నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా కావలి ఆర్డీవో, కావలి మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా కొనసాగుతూ సోమవారం మాట్లాడిన మాటలు వాస్తవంగా ఉన్నాయని, ఇప్పటివరకు కావలి ఎటువంటి అభివృద్ధి నోచుకో లేదని ఒప్పుకున్నందుకు వారిని మెచ్చుకుంటు న్నానన్నారు. ఇప్పటికైనా అభివృద్ధిలో కుంటుపడిన కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో సాగించేందుకు కృషి చేయాలని సూచిం చారు. కావలి మున్సిపల్ కమిషనర్ రూ.15 కోట్లు దండి ఎవరికి ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. నిన్నటి రోజున ఒక సామాన్యుడు తుమ్మలపెంట రోడ్డు గురించి సోషల్ మీడియాలో

పోస్ట్ పెట్టినందుకు గాను అతనిని పోలీసులు అరెస్టు చేసి రోజంతా కస్టడీలో ఉంచడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. కావలి పట్టణంలో ఎక్కడో ఒకచోట దోమల మందు చల్లి పట్టణమంతా శస్యశ్యామలంగా ఉందనడం ఎమ్మెల్యే విజ్ఞతకి నిదర్శనమని, ఇప్పటికైనా పట్టణంలో ఉన్న అపరిశుభ్రతపై దృష్టి సారించి కావలికి కొంతైనా మంచి చేయమని ఎమ్మెల్యేని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కావలి పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యనిర్వాక కార్యదర్శి షేక్ మస్తాన్, కార్యదర్శి ఖాదర్ బాషా, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి బాల గురుస్వామి, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి తటవర్తి వాసు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పట్టణ రైతు విభాగం అధ్యక్షులు చిట్టబత్తిన మాల్యాద్రి, 31వ వార్డు పార్టీ ఇంచార్జ్ మంచాల ప్రసాద్, పార్టీ ముఖ్య నాయకులు ఉప్పాల మాలకొండయ్య, గోసు రవి యాదవ్, సింగమనేని హరిబాబు, పులివర్తి రవీంద్ర, మనోహర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

డిబిఎస్ లో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల లో 14వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుదీర్ నాయుడు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కాలుష్యం నుండి పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. కళాశాల స్థాపించి 14 సంవత్సరములు పూర్తి చేసుకొని 15వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థులు తమ బాధ్యతను తెలియజేశారన్నారు. నేటి యువత సమాజ సేవ పట్ల ఆసక్తులై ఇటువంటి ప్రకృతి పరిరక్షణ కార్యక్రమాలకు ముందుకు వచ్చి మొక్కలు నాటడం లాంటి కార్యక్రమాలు చేసి మనుషుల ఆయువు ప్రమా ణాలను పెంచే విధంగా సమాజం పట్ల తమ బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. కళాశాల సెక్రటరి డాక్టర్ దామిశెట్టి బాల సురేష్ బాబు మాట్లాడుతూ పచ్చని మొక్కలు సంజీవని వంటివని, పర్యావరణ పరిరక్షణ

మన అందరి బాధ్యత అని గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి రావు మాట్లాడుతూ మొక్కలు కాలుష్య వాతవరణాన్ని రూపుమాపి మనుషుల జీవన ప్రమాణాన్ని పెంచుతాయని విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి జి. రమేష్ బాబు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపరకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విదేశీ మేలు జాతి దూడలతో లాభదాయకం

జిల్లా పశుసంవర్ధక శాఖ సంచాలకులు రామ్ నాయక్

విశాలాంధ్ర -లింగసముద్రం : రాళ్లపాడు గ్రామంలో దేశీయ మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రమేష్ నాయక్ మాట్లాడుతూ. దూడలకు పుట్టిన అరగంట లోపు తల్లి దగ్గర ముర్రుపాలు తాగించాలని, సకాలంలో నట్టల నివారణ మందులు తాగించాలని తెలిపారు. ప్రకాశం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి కాలేషా మాట్లాడుతూ పశువులకు మేలు జాతి వీర్యమును ఎక్కించి అభివృద్ధి చేసుకోవాలని కృత్రిమ గర్భధారణ చేయించి, లింగ నిర్ధారణ చేసిన వీర్యముతో ఆడ దూడలను పుట్టించవచ్చని తెలిపారు. కందుకూరు డివిజన్ ఉప సంచాలకులు మాట్లాడుతూ పశువైద్య శిభగలను. బాంద్ర శేఖర్ రావు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంతలో వలేటి వారి పాలెం సహాయ సంచాలకులు బ్రహ్మయ్య, మండల పశువైద్యాధికారి కామేశ్వరరావు. చిన్నసనని పశు వైద్యాధికారి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. పారా వెటర్నరి సిబ్బంది, గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు. ప్రదర్శించిన దూడలలో రెండవ బహుమతి. మూడవ బహుమతి మొదటి బహుమతి మద్దెల మాల్యాద్రి బాసం చంద్రమౌళి దూడ మీ వరికూటి మాధవరెడ్డి కి చెందిన దూడకు గెలుచుకున్నాయి. గెలుపొందిన వాటికి సీలు పాల క్యానులు, కాల్షియం టానిక్, మినరల్ మిక్సర్ సరఫరా చేశారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి పాడి రైతుకు ప్రోత్సాహక బహుమతి అందించారు.

ధాన్యం కొనుగోళ్లపై రైతుల కు అనుమానాలు

విశాలాంధ్ర- ముత్తుకూరు: రైతుల నుండి ప్రభుత్వం దాన్యం కొనుగోలు చేసే విషయంలో రైతులకు అనేక అనుమానాలు ఉన్నాయని ఉద్యానవన యూనివర్సిటీ సలహా మండలి సభ్యులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిషత్ సాధారణ సమావేశం ఎంపీపీ గండవరపు సుగుణ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లు రైతుల నుండి నేరుగా కొనుగోలు చేస్తే తూము ధాన్యానికి తాలు, తరక, తేమ కింద రెండు కేజీల ధాన్యాన్ని తీసుకొని రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారన్నారు. అందువల్ల రైతుకు కోసిన వెంటనే ధాన్యం అమ్ముడుపోవడమే కాకుండా, హమాలీ ఖర్చులు కూడా తగ్గేవ న్నారు. అయితే గత ఏడాది ప్రభుత్వం రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్ల వద్దకు తీసుకెళ్లిన మిల్లర్లు తీసుకోకుండా అనేక ఇబ్బందులను రైతులను పెట్టడం జరిగిందన్నారు. అందువల్ల రైతుల నుండి కొనుగోలు చేసే ధాన్యం పట్ల పూర్తిస్థాయిలో అమలు జరిగేందుకు వీలున్నటువంటి విధానాలను అధికారులు అమలు చేయాలని ఆయన కోరారు. పౌర సంబంధాల శాఖ డిప్యూటీ తహశీల్దార్ జగదీష్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని రైతు

భరోసా కేంద్రాల ద్వారానే ప్రభు త్వం బ్యాంకు గ్యా రంటీ ఇచ్చి మిల్లర్లకు పంపడం జరుగుతుం దన్నా రు. అయితే కింది స్థాయిలో ధాన్యాన్ని టెక్నీషియన్లు, వివోలు పూర్తిస్థాయిలో పరిశీలించి వాటిని కొనుగోలుకు సిద్ధం చేశాక రైతు భరోసా కేంద్రం నుండి మిల్లర్లకు సమాచారం వెళ్లిన వెంటనే అక్కడినుండి ఆన్లైన్లోనే ఏ మిల్లుకు ఈ ధాన్యాన్ని పంపాలి, ట్రక్ నెంబర్, బ్యాంకు గ్యారంటీతో కూడిన పత్రం ఆన్లైన్ ద్వారా రైతు భరోసా కేంద్రానికి రావడం జరుగుతుంది అన్నారు. అనంతరం వి ఏఓల సమక్షంలోనే రైతుల ధాన్యాన్ని కొలిచి ట్రక్కులు లోడ్ చేయడం జరుగు తుందన్నారు. అందువల్ల హమాలి ఖర్చులు కూడా రైతుకు పడవని ఆయన తెలిపారు. తొలుత వివిధ శాఖల అధికారులు మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సభ ముందు చదివి వినిపించారు. ఈ కార్యక్రమం లో జడ్పీటిసి బందెల వెంకట రమణయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి, విజయలక్ష్మి, ఎంపీడీవో ప్రత్యూష, తహశీల్దార్ మనోహర్ బాబు, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

డాక్టర్ పెరుగుకు గ్రీస్ ప్రశంసా పురస్కారం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఫిబ్రవరి 9 అంతర్జాతీయ గ్రీక్ భాషా దినోత్సవం విశ్వవ్యాప్తంగా వున్న గ్రీస్ దేశ ప్రజలు తమ భాష పట్ల గౌరవాన్ని ప్రదర్శించే కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా మాస్కో లోని హెలెనిక్ సాంస్కృతిక కేంద్రం ప్రపంచంలోని వివిధ దేశాల్లో వుంటున్న గ్రీక్ కవులు, భాషా ప్రేమికులతో అంతర్జాల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా గ్రీక్ భాషతో సంబంధం వున్న కవులు , భాషా వేత్తలను ఎంపిక చేసి ప్రశంసా పురస్కారాలు ప్రదానం చేశారు. పెరూ దేశానికి చెందిన హిస్పానిక్ ముండియల్ యూనియన్ ఆఫ్ రైటర్స్ అధ్యక్షులు డాక్టర్ కార్లోస్ హ్యూగో గెరిడో చాలెన్, మెక్సికో కు చెందింది. వరల్డ్ అకాడమీ ఆఫ్ లిటరేచర్ హిస్టరీ ,ఆర్ట్స్, అండ్ కల్చర్ అధ్యక్షులు డాక్టర్ ఫ్రాన్సిస్ కో రమిరజ్ సాంచెజ్. ఈ ప్రశంసా పురస్కారం నెల్లూరుకు చెందిన అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ మంగళవారం గూగుల్ మెయిల్ ద్వారా అందుకున్నారు. 2011 లో డాక్టర్ పెరుగు రామకృష్ణ గ్రీస్ దేశం సందర్శించి వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ పొయట్స్ కార్యక్రమంలో భారతీయ ప్రతినిధిగా హాజరయి కవితా గానం చేసి వచ్చారు. వీరి అనేక కవితలు గ్రీక్ భాషలోకి బెంగాలీ కవి ఉజాల ఘోష్ అనువాదం చేసి ప్రచురించారు. పలువురు గ్రీక్ భాష కవులతో రామకృష్ణకు ఇప్పటికీ సత్సంబంధాలుండడం విశేషం. ఈ పురస్కారం తనకు గ్రీక్ భాష పట్ల కల ప్రత్యేక అభిమానానికి గుర్తుగా లభించిందని డా పెరుగు రామకృష్ణ తెలిపారు. ఈ అరుదైన పురస్కారం అందుకున్న తెలుగు కవికి పలువురు రచయితలు అభినందనలు తెలిపారు.

గ్రామ రెవెన్యూ సహాయకులకు కనీస వేతనం ఇవ్వాలి

కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గ్రామ రెవెన్యూ సహాయకులకు కనీస వేతనంరూ. 26 వేలు ఇవ్వాలని, అర్హులైన వారికి ప్రమోషన్స్ కల్పించాలని, నామినీలుగా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించాలని, ఫేస్ యాప్ హాజరు నుండి బయోమెట్రిక్ నుండి వీఆర్ఏలను మినహాయించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ధర్నాలో భాగంగా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో నికలిసివినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కే. పెంచల నరసయ్య మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులకు గతంలో ప్రతి పక్షనేతగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాను -అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే మీ జీతాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దాదాపు మూడున్నర సంవత్సరం పూర్తి కావస్తున్న ఇంతవరకు వైసీపీ ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకపోగా, గతంలో పోరాడి సాధించుకున్న డిఏ ను తిరిగి జమ చేయాలని జీవో ఇచ్చి, బలవంతంగా ఒక్కో విఆర్ఏ దగ్గర దాదాపు 12 వేల రూపాయలు కట్టించుకుంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వీఆర్ఏలకు రద్దు చేశారు. నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తిస్తామని చెప్పి దాని ప్రస్తావనే తీసుకురావడం లేదు. దీనికి తోడు గ్రామస్థాయిలో భూ సర్వేలకు, అదే విధంగా గ్రామంలో అనేక ప్రాంతాలలో పనిచేసే వీరిని సొంత మొబైల్ తీసుకుని ముఖ హాజరు వేసుకోవాలని చెప్పడం అన్యాయం. వీరిలో ఎక్కువ మంది స్మార్ట్ ఫోను వాడటం తెలియని వారు. పైగా గ్రామీణ ప్రాంతాలలో నెట్వర్క్ కూడా సక్రమంగా ఉండదు. ముఖ హాజరు నుండి వీఆర్ఏలను మినహా యించాలని డిమాండ్ చేశారు. గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మాట తప్పను మడమ తిప్పను అని చెప్పిన వైయస్ జగన్మోహన్ రెడ్డి వీఆర్ఏల పట్ల మాట మాట తప్పడం దారుణం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వీఆర్ఏల సమస్యలు పరిష్కరించి, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌస్ బాషా, నారయ్య, కోదండమ్, సీతమ్మ, రాములు, భాస్కర్, అంకయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసం లోకేష్ తలపెట్టిన మహా యజ్ఞం యువగళం పాదయాత్ర : టిడిపి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర భవిష్యత్ కోసం లోకేష్ తలపెట్టిన మహాయజ్ఞమే యువగళం పాదయాత్ర అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో రేపల్లె ఎమ్మెల్యే, జోన్4 అనగాని సత్యప్రసాద్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొన్నారు. సమావేశ అనంతరం మీడియాతో బీద మాట్లాడుతూ. గందరగోళ పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు నాడు చంద్రబాబు "వస్తున్నా.. మీకోసం పాదయాత్ర" నిర్వహిస్తే నేడు రాష్ట్ర భవిష్యత్తు కోసం నారా లోకేష్ "యువగళం పాదయాత్ర" కు శ్రీకారం చుట్టారన్నారు. నారా లోకేష్ యువగళం కార్యక్ర మానికి వస్తున్న ప్రజాదరణ ను వైసీపీ ప్రభుత్వం ఓర్వలేకపోతోందని, నారా లోకేష్ బాబు వద్ద నుండి మైకులు లాగేస్తోందని, నిలబడిన స్టూల్ ను సీజ్ చేస్తోందని, జాతీయ, రాష్ట్ర రహదారులే కాదు మట్టి రోడ్డు మీద లోకేష్ మాట్లాడినా ఒప్పుకోమని పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారన్నారు. ఎవరితో మాట్లాడుతారో, ఏం మాట్లాడుతారో ముందే చెప్పాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. శాంతియుతంగా చేస్తున్న లోకేష్ పాదయాత్ర పై ఇన్ని ఆంక్షలు ఎందుకు ?అత్యాచారాలు, హత్యలు, ప్రమాదాలు జరిగితే కనిపించని పోలీసులు వేప చెట్టుపై రెప రెపలాడే టిడిపి జెండా ను విప్పేందుకు పరుగులు తీస్తున్నారు. శ్రీకాళహస్తి అభివృద్ధి లో గోపాలన్న ది చెరగని ముద్ర. నాడు చంద్రబాబు కు బొజ్జల గోపాలన్న మిత్రుడు, సహచరుడు అన్నారు. నేటి తరం లో నారా లోకేష్ బాబు కు సుధీర్ రెడ్డి అండగా ఉన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం టిడిపికి కంచుకోట. కాళహస్తి నియోజకవర్గంలో జరిగే టిడిపి కార్యక్రమాలు ఉత్సవాలను తలపిస్తాయి. కాళహస్తి నుండి అసెంబ్లీ కి వెళ్ళింది ఒక్క ఎమ్మెల్యే నే. కానీ నియోజకవర్గం లో మాత్రం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులందరూ ఎమ్మెల్యే లు గా అవతారం ఎత్తి పర్యటిస్తున్నారు.కాళహస్తి నియోజకవర్గం లోని అధికారులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు సెల్యూట్ లు కొట్టలేక విసిగిపోతున్నారు. తమ విధులను మరచిపోతున్నారు. రాష్ట్రంలో 12 వ తేదీ దాటినా జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. కేంద్రం నుండి అప్పులు పుట్టకపోతే పింఛన్లు కూడా ఇవ్వలేని దుస్థితి నేడు రాష్ట్రం లో నెలకొంది. అధికారం, ప్రతిపక్షంతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం తపన పడే వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు. రాష్ట్ర భవిష్యత్తు తిరిగి గాడిన పడాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావాలన్నారు.

నెల్లూరు జాతీయ రహదారి వివరాలు ఏమిటి?

రాజ్యసభలో ప్రశ్నించిన వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ప్రస్తుతం ఉన్న జాతీయ రహదారి-16 (ఎహెచ్45) ను 4 లైన్‌ల నుండి 6 లైన్‌లుగా కోవూరు నుండి నెల్లూరు సిటీ పరిమితుల వరకు అంటే నెల్లూరు బైపాస్ సెక్షన్ (17 కిలోమీటర్లు) వరకు అప్‌గ్రేడ్ చేయాలని 1-11-2022 తేదిన తన లేఖ ద్వారా కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అభ్యర్థన మేరకు నితిన్ గడ్కరీ తన లేఖ ద్వారా విషయం పరిశీలించారని, దానికి సంబంధించి తన లేఖ ద్వారా ఈ వివరాలు పేర్కొన్నారు. 4 లైన్ల బైపాస్ (సుమారు పొడవు 17 కి.మీ) ఎన్‌హెచ్-16లో నెల్లూరు పట్టణానికి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా, 2004లో (కి.మీ. 1366.547 నుండి కి.మీ 1383.713) నిర్మించబడిందని, ఎన్‌హెచ్ఎఐ 6-లైన్ గ్రేడ్-సెపరేటెడ్ పనిని కిమీ 1379.934 వద్ద (గొలగమూడి జంక్షన్ బ్లాక్‌స్పాట్ ఐడి: ఏపి -(02)-392, కి.మీ. 1383.195 వద్ద (నెల్లూరు టి) జంక్షన్, బ్లాక్‌స్పాట్ ఐడి ఏపీ -(02)-189) , కిమీ 380.350 నుండి కిమీ 1380.957 (సుందరయ్య కాలనీ జంక్షన్ దగ్గర బ్లాక్‌స్పాట్ ఐడి ఏపీ (02)-188) వరకు నిర్మాణా లు చేపట్టింది. వీటిని (బ్లాక్‌స్పాట్ లను) సరిదిద్దడానికి నవంబర్-2022లో పని మోడ్‌లో ఇవ్వబడిందని, అంతే కాకుండా, బైపాస్ 6 లైనింగ్ చేసే ప్రక్రియ ప్రతిపాదన పరిశీలించేందుకు డిపిఆర్ కన్సల్టెంట్‌ను నియమించే విషయం ఎన్‌హెచ్ఏఐ పరిశీలనలో ఉందని తెలిపారు.

ఎస్టీ కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని ఆదేశాల న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ ఎం శ్రీనివాసు లు నాయక్ అధ్వర్యంలో ఈరోజు ఇందుకూరుపేట మండలం నరసాపురం ఎస్టీ కాలనీ నందు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ ఎస్టీ కాలనీ నందు న్యాయ విజ్ఞానసేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ ఎం శ్రీనివాసులు నాయక్ మాట్లాడుతూ న్యాయసహాయం భారతదేశంలో వ్యక్తుల మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కాలం పట్టటమే గాక అధిక శ్రమ ఖర్చులతో కూడిన పని సాధారణ ప్రజలు ఈ ఖర్చును భరించలేరు పేదరికం సామాజికంగానూ ఆర్థికంగానూ వెనుకబాటుతనం నిరక్షరాస్యత మొదలైన కారణాలతో పౌరునికి న్యాయ పాలన అందుబాటులో లేదు అయితే 39 (అ రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికలతో ప్రజలకు ముఖ్యముగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్న వర్గాలకు నిరక్షరాస్యులకు అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయ సహాయం అందజేయాలి ఈ దిశలో ప్రభుత్వం 1987 సంవత్సరంలో న్యాయ సేవధికార సంస్థల చట్టాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా న్యాయ సేవ అధికార సంస్థలను ఏర్పాటు చేసి ప్రతిష్టమైన ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మహిళలకు అందజేయాలని సంకల్పించింది. సీనియర్ సిటిజన్ తల్లిదండ్రుల రక్షణ, పోషణ తల్లిదండ్రులను కుటుంబంలోని ఇతర వయోవృద్ధులను వృద్ధాప్యం లో నిర్లక్ష్యం చేయడం హేయకరమైన విషయం. బిడ్డలను పెంచి ఉద్యోగులు చెప్పించి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధులను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. చాలా మంది తల్లిదండ్రులను వృద్ధులను సీనియర్ పౌరులను వారి బిడ్డలు బంధువులు నిర్లక్ష్యం చేయడం ఇంటి నుండి బయటకు గెంటి వేస్తున్నారు. వృద్ధాప్యంలో ఎలాంటి వారి రక్షణ కోసం 2007 సంవత్సరంలో తల్లిదండ్రుల సీనియర్ సిటిజన్ పోషణ సంక్షేమ చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు. మహిళల అక్రమ రవాణా జరుగుతుందని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వారిని తరలించి వ్యభిచార గృహాలకు తరలిస్తున్నారని అదేవిధంగా బాల బాలికలను తరలించిన వారిని భిక్షాటనకు, డ్రగ్స్ ను తరలించడానికి వాడుకుంటున్నారన్నారు. ప్రజల ప్రభుత్వంగా ఉండా లని సూచించారు. పిల్లలను అందరిని బాగా చదివించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వీఆర్వో వి నారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

-ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలి
-అధికారులకు కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలోజరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎస్ చక్రధర్ బాబు,ఎన్నికల నోడల్ అధికారులను ఆదేశించా రు. మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, నెల్లూరు లోకల్ అథారిటీస్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై కలెక్టర్ చక్రధర్ బాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్‌తో కలిసి సమీక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో జిల్లాలో జరిగిన ఎన్నికల విజయ వంతానికి ఏ విధంగా కృషి చేశారో అదే స్ఫూర్తితో ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించేందుకు నోడల్ అధికారులను నియమించామన్నారు. అందుకనుగుణంగా సంబంధిత నోడల్ అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ నోడల్ అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలు, ఎన్నికల నియమావళి అమలు, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్, ఎన్నికల సిబ్బందికి శిక్షణ, పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ పేపర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్స్ ల సేకరణ, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, స్ట్రాంగ్ రూమ్స్, మైక్రో అబ్జర్వర్ ల నియామకం తదితర అంశాలకు సంబంధించి నోడల్ అధికారులు నిర్దేశించిన విధంగా ప్రణాళికా బద్ధంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారుజిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 129 పోలింగ్ కేంద్రాలను,టీచర్స్ ఎమ్మెల్సీఎన్నికలకు సంబంధించి 40 పోలింగ్ కేంద్రాలనుఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. నెల్లూరు లోకల్ అథారిటీస్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబం ధించి 5 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు పరిచేందుకు ఎంసిసి, అకౌంటింగ్ టీమ్స్ ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైన శిక్షణను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని వసతులతో పాటు.. భద్రతా ఏర్పాట్లను కూడా పటిష్టంగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నుండి సిబ్బంది వివరాలు తెప్పించుకొని ఎన్నికల విధులు కేటాయిం చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. స్ట్రాంగ్ రూము, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కౌంటర్లు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి పోలింగ్ మెటీరియల్,బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్, బ్యాలెట్ బాక్స్ లు అన్నీ సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి వీడియోగ్రాఫర్, సూక్ష్మ పరిశీలకులను నియమించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ.. గతంలో నిర్వహించిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జరగబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు నోడల్ అధికారులందరికి కేటాయించిన విధు లను తప్పక పాటించాలన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ హరిత, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, సెబ్ జాయింట్ డైరెక్టర్ శ్రీలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ, నుడా విసి టి. బాపిరెడ్డి, నెల్లూరు, కావలి, ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మాలోలా, శీనానాయక్, కరుణకుమారి, జెడ్పీ సీఈవో చిరంజీవి, డిఆర్డిఏ డ్వామా, పీడీలు కెవి సాంబశివారెడ్డి, డి.వెంకటరావు, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి కనక దుర్గా భవానీ, ఎల్డిఎమ్ శ్రీకాంత్ ప్రదీప్ కుమార్, ఐటిడిఏ పిఓ రాణి మందా, భూరికార్డుల సర్వేఏడి హనుమాన్ ప్రసాద్, బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రకాశం పంతులు విగ్రహంకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:నెల్లూరు ఏ సి మార్కెట్ వద్ద నున్న ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని తగులపెట్టడంతో టిడిపి అధికార ప్రతినిధి ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, పార్టీ నాయకులతో కలిసి ప్రకాశం విగ్రహం వద్ద మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉచ్చి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఆంధ్రకేసరికి అత్యున్నత గౌరవాన్నిచ్చి ఆయన జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటిస్తే ఈ వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆయన విగ్రహం తగలబడిందన్నారు. తగులపడిన విగ్రహాన్ని ఏ మేరకు తగులపడిందో తెలియకుండా ఎన్నికల కోడ్ పేరుతో ముసుగు వేశారని ఈ సంఘటనతో మహనీయుల పట్ల వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం బట్టబయలైందని దుయ్యబట్టారు. అంబేద్కర్, పొట్టి శ్రీరాములు, ప్రకాశం పంతులు లాంటి త్యాగ మూర్తులు ఓటర్లను ఏ విధంగా ప్రభావితం చేస్తారని ముసుకులు కప్పారని అడుగు తున్నాం. రోజు చెత్త బళ్లకు పెట్టి జగన్ పాటలు మాత్రం ఓటర్లను ప్రభావితం చేయవా అని అడుగుతున్నాం. జగన్ పాటల ప్రచారానికి ఎన్నికల కోడ్ లేదా? అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కప్పిరశ్రీనివాసులు, పెంచలనాయుడు, టిడిపి నాయకులు కప్పిర రేవతి, పుట్ట అజయ్, కువ్వారపు బాలాజీ, ఆకుల హనుమంతరావు, పసుపులేటి మల్లిఖార్జున, తానే మస్తాన్, కె పెంచలయ్య చౌదరి, సుభాన్ బాషా, భార్గవరాం, రంగాచారి వెంకటేష్, సాయి, తిరుపతి, నిర్మల్, వేణు, శ్రీనివాసరావు, సుధ అరుణ్, విస్సా రామచంద్ర రావు, చంద్రశేఖర్, మహేష్ పాల్గొన్నారు.

14 నుండి రాపూరమ్మ దేవస్థానం మహా కుంభాభిషేక మహోత్సవం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని రాపూరు గ్రామ దేవత రాపూరమ్మ పునర్ని ర్మాణం అన్ని హంగుల తో పూర్తి చేసి ఈ నెల 14,15,16 తేదిలలో ప్రారంభించనున్న రాపూరమ్మ దేవస్థానంలో మూడురోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మంగళవారం సాయంత్రం 5.30గంటలకు అంకురార్పణ, రాత్రి 8 గంటలకు అమ్మవారి విగ్రహ(జలదివాసం), రెండవ రోజు బుధవారం ఉదయం 7.30 గంటలకు యాగశాల ప్రవేశం దేద పండితులచే పూజలు హోమాలు, ఉదయం11 గంటలకు అమ్మవారి నూ తన విగ్రహం క్షీరాదివాస నివేదన, మంగళ నిరాజనం, సాయంత్రం 4.30 గంటలకు హోమాలు, రాత్రి 8.30 గంటలకు అమ్మవారి విగ్రహంకు ధాన్యం పుష్పాలు చాయదర్ప ణ సాహితీ పంచశయ్యదివాసం నిర్వహిస్తారు. చివరిరోజు గురువారం ఉదయం 8.30 గంటల నుండి 9.30 గంటల వరకు మీన లగ్నంలో ఆలయ శిఖరం శ్రీచక్ర శీతల మాత్రం ప్రతిష్ఠ, షోడాశకళశ అభిషేకం హోమం, మధ్యాహ్నం 12 గంట లకు మహా పూర్ణా హుతి, మహ కుశ్మాండ బలి, చాయ దర్శనం, గోదర్శనం, కన్యదర్శనం, మహా మంగళ నీరాజనం, మహాభక్త జనదర్శనం, మధ్యాహ్నం 1గంటకు అన్నదానం నిర్వహిస్తారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వ హిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నేడు రాపూరు మండల టిడిపి నాయకుల సమావేశం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండ లం లోని టిడిపి నాయకులు, కార్య కర్తలతో బుధ వారం సాయంత్రం 4 గంట లకు రాపూరులో సమావేశం నిర్వహిస్తారని రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటే శ్వర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వేంకటే శ్వర రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు, ఇన్చార్జి కురుగొం డ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు బుధవారం సాయం త్రం 4 గంటలకు రాపూరులో మండలం లోని నాయకులు, కార్యకర్తలతో టిడిపి సమావేశం నిర్వహించ నున్నామన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అజెండాగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల గురించి, ఇదేం ఖర్మ-రాష్ట్రానికి కార్యక్రమం, రాపూరు మండలంలో జరుగుతున్న తీరు పట్ల, లోకేష్ యువగళం పాదయాత్రకి సంఘీభావంగా రాపూరు మండలంలో చేపట్ట బోయే కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో చర్చిస్తామని ఈ సమావేశంలో క్లస్టర్ ఇన్చార్జీలు, అన్ని యూని ట్ ఇన్చార్జీలు, పార్లమెంట్ కమిటీ నాయకులు నియోజ కవర్గ కమిటీ నాయకులు, ఐటిడిపి కోఆర్డినేటర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల అనుబంధ సంఘ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పాల్గొనాలని దందోలు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర- బిట్రగుంట: మార్చిలో నిర్వ హించనున్న పట్టభద్రులు, ఉపాధ్యా య నియోజక వర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహ ణకు బోగోలు మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మంగళవారం తహ శీ ల్దార్ ఆనాటి లక్ష్మీ నారాయణ, బిట్రగుంట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ చిన్న బలరా మయ్యతో కలిసి పరిశీలించారు. మండలంలో పట్టభద్రుల నియోజక వర్గానికి 1395 మంది, ఉపాధ్యా నియోజకవర్గానికి 47 మంది తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నా రని, విశ్వనాథ రావుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాలు ఎన్నికల నిర్వహణకు అనువుగా ఉన్నాయా? ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలి? అనే అంశాలను పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వీఆర్వోలు శ్రీనివాసులు, మనోహర్, కిరణ్ పాల్గొన్నారు.

కరణం వెంకటేష్ తో పేర్నాటి సమావేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైసీపీ చీరాల నియోజకవర్గ సమన్వయ కర్త కరణం వెంకటేష్‌తో వైసీపీ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ చీరాల నియోజక వర్గంలో 8 పోలింగ్ స్టేషన్లు, 10,000 పైగా పట్ట భద్రులు ఓటర్లుగా నమోదయ్యి ఉన్నారని, చీరాల మున్సిపాలిటీ పరిధిలో అత్యధికంగా ఓటర్లు ఉన్నారని, పట్టణ పరిధిలో ఉన్న ఓటర్లను త్వరగా గుర్తిస్తామని, దీనికి సంబంధించి 100 మందితో కూడిన సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి వారికి పూర్తి భాధ్యతలు అప్పజెపుతామని తెలిపారు. వీరందరూ కూడా పూర్తి స్థాయిలో పని చేస్తూ ఎన్నికల తేదీ నాటికి ఇక్కడికి వచ్చి ఓటు వేసే విధంగా కృషి చేస్తారని తెలిపారు.

క్యాన్సర్ పై అవగాహన

సైకిల్ మారథాన్.. ర్యాలీ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని వెపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి సూర్య ధర్మేంద్ర ఆధ్వర్యంలో రాపూరు పట్టణం లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠ శాల నుండి విద్యార్థులతో వేపినాపి ప్రాథమిక ఆరో గ్య కేంద్రం వైద్యాధికారి తో సూపర్వైజర్స్, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెం ట్, హెల్త్ వెల్నెస్ సెంటర్స్ సిహెచ్ఓ లు కాన్సర్‌పై అవగాహన, సైకిల్ మారథాన్ , ర్యాలీ నిర్వహించారు. వ్యాయా మం ఆవశ్యకత, సైక్లింగ్, యోగా చేయడం వల్ల రక్తపోటు, మధుమేహం, గుండె జబ్బులు నివారించ వచ్చునని ప్రజలకు అవగా హన కల్పించారు.

టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి

విశాలాంధ్ర-రాపూరు: టిడిపి తల పెట్టిన ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా కురుగొండ్ల గెలవాలని రాపూరు మండలానికి పట్టిన ఖర్మ పోవాలని నినాదంతో టిడిపి రాష్ట్ర ఎస్ సి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పచ్చి గళ్ళ రత్నం, మండల మహిళా అధ్యక్షు రాలు చిలుపూరి రవణమ్మ ఆధ్వర్యంలో మంగళవారం రాపూరు పట్టణం లోని 71,72, బూతులలో ఎస్‌సి సెల్ నాయ కులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పచ్చి గళ్ళ రత్నం మాట్లాడుతూ వెంక టగిరి మాజీ శాసనసభ్యులు, కురుగుండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు, రాపూరు పట్టణం లోని 71,72 వార్డ్ లో కురుగుం డ్ల గెలవాలి రాపూరు కి పట్టిన ఖర్మ పోవాలన్న నినాదంతో రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అనే కా ర్యక్రమంలో గడప గడప కు తిరిగి వారి సమస్యలు తెలుసుకుని అన్ని సమస్యలు పరిష్కరిం చాలన్న ఈ రాష్ట్రానికి, ఈ మండలానికి ఖర్మ తొలగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావాలని, ఎంఎల్‌ఏ గా కురుగొండ్లను గెలిపించాలని కోరారు. పట్ట భద్రుల ఎంఎల్ సి ఎన్నిక ల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, ఉపాధ్యా యులను, పట్టభద్రులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో మండల ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షు లు రాజా, వెంకటేశ్వర్లు, 71 బూత్ కన్వీనర్ పచ్చిగాళ్ల భాస్కర్,72 బూత్ చిల్లపూరి కిరణ్ కుమార్, ఎం పోలయ్య కార్యకర్తలు పాల్గొ న్నారు.

షార్ట్ పుట్ పోటీలలో హైస్కూల్ పీడీకి 3 వస్థానం

విశాలాంధ్ర- నెల్లూరు: వెస్ట్ బెంగాల్ కోల్ కత్తా లో ఈనెల 10 వ తేది నుండి 12 వ తేది వరకు జరిగిన 42 వ జాతీయస్థాయి మాస్టిక్ అథ్లెటిక్స్ పోటీలలో45 సంవత్సరాల విభాగంలో కలిగిరి జడ్‌పి హైస్కూల్ పీడీ మురళి పాల్గొని షార్ట్ పుట్ పోటీలలో 3 వ స్థానం, హేమర్ త్రో 2 వ స్థానం సాధించారు. 45 సంవత్సరాల వయస్సులో కూడా జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో కలిగిరి జడ్పీ హై స్కూల్ పేరును నిలబెట్టడం ఎంతో ఆనందంగా ఉందని హెచ్‌ఎం భీమేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పోటీలు దేశంలో ఎక్కడ జరిగిన పోటీలలో పాల్గొని మరిన్నో అవార్డు లు, పతకాలు సాధించాలని పిడి మురళిని కోరారు. ఉపాధ్యా యు లు విద్యార్థులు గ్రామస్తులు పీడీ మురళిని అభినందించారు.

3వరోజు యువగళం పాదయాత్రలో ఇంటూరి

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర, 19వ రోజు మంగళ వారం తిరుపతి జిల్లా సత్యవేడు నియోజక వర్గం లోని అరణ్యం కండ్రిక ప్రాంతంలో జరిగింది. కందు కూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వర రావుతో పాటు నియోజక వర్గంలోని పలు మండలాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు వరుసగా మూడవ రోజు పాదయాత్రలో పా ల్గొన్నారు.

ఎస్‌బిఐ సేవలపై ఖాతాదారుల అసంతృప్తి

- రుణాల మంజూరులో జాప్యం - పొదుపు మహిళలకు తప్పని తిప్పలు

విశాలాంధ్ర- మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు ఎస్‌బిఐ సేవలపై గత కొంతకాలంగా ఖాతాదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలం నలు మూలల నుండి వివిధ పనులపై ఎస్‌బిఐ కు వచ్చిన ఖాతాదారులు పట్ల ఎస్ బి ఐ సిబ్బంది నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. అంతేకాకుండా నగదు విత్ డ్రా చేయడానికి ఒకే కౌంటర్ ఉండడంతో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది అంటూ పలువురు ఆరోపణలు చేస్తున్నారు. అంతే కాకుండా రుణాలు సకా లంలో చెల్లించినా కూడా తమకు తిరిగి రుణాలు మంజూరు చేయడంలో జాప్యం వహిస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. ఇటీవల కాలంలో మండల వ్యాప్తంగా ఎందరో రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణం పొందేందుకు అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది అంటూ ఆరోపిస్తున్నారు. చిన్న చిన్న పనులు పై వెళ్లిన ఖాతా దారులకు తీవ్ర అసంతృప్తి ఎదురవుతుందంటూ పలువురు ఆరోపణలు చేస్తు న్నారు. ఇది ఇలా ఉండగా పొదుపు మహిళలను సైతం బ్యాంకు సిబ్బంది ముప్ప తిప్పలు పెడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. బ్యాంకు సిబ్బంది ఖాతాదారుల పట్ల నిర్లక్ష్యం వీడీ తమ సేవలు అందించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. దూర ప్రాంతాల నుండి బ్యాంకులకు వచ్చే ఖాతాదారులకు బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురు కావడం జరుగుతుందని స్థానికంగా ఆరోపణలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఏటీఎం సిడియం మిషన్లో ఎప్పుడు నగదు ఉంటుందో ఎప్పుడు ఉండదో చెప్పలేని పరిస్థితి అంటూ ఖాతాదారులు వాపోతున్నారు. ఏది ఏమైనా గత కొంతకాలంగా మనుబోలు ఎస్‌బిఐ సేవలపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారనేది వాస్తవం .ఇకనైనా ఎస్‌బిఐ ఉన్నతాధికారులు స్పందించి ఎస్ బి ఐ కు విచ్చేసిన ఖాతా దారుల కు సమన్వయంతో ఖాతాదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయా లని పలువురు కోరుతున్నారు.

ప్యామిలీ ఫిజిషియన్ వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ప్యామిలీ ఫిజిషియన్ వైద్యసేవలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని వలేటి వారి పాలెం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం డాక్టర్. శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని కొండసముద్రం సచివా లయంలో ప్యామిలీ ఫిజిషియన్ వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్. శ్రీనివాసులు మాట్లాడుతూ 104 సేవలలో దీర్ఘకాలిక జబ్బులు అయిన షుగర్, బీపీ, ఆస్తమా వంటి జబ్బులకు చికిత్స అందించడమే కాకుండా నెలకు సరిపడా మందులు అందిస్తామన్నారు. 104సేవలో ఒక డాక్టర్, ఎంఎల్.హెచ్.పి.ఈ లు,ఏఎన్ ఎం లు, హెల్త్ అసిస్టెంట్ లు సేవలు అందజేస్తారని తెలిపారు. కామెర్లు,రక్తపోటు, మధుమేహం,నేత్ర, ముక్కు, చెవి,గొంతు, తదితర వ్యాధులకు వైద్యం అందజేస్తారన్నారు. డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు ఏ ఎన్ ఎం కళ్యాణి, హెల్త్ సిబ్బంది వివిధ రాకాల వ్యాధులతో బాధపడుపడుతున్న ప్రజలు పాల్గొన్నారు.

అడవికి నిప్పు పెట్టినా వన్యప్రాణులను వేటాడినా కఠిన చర్యలు: రేంజర్

విశాలాంధ్ర-రాపూరు: అడవి కి నిప్పు పెట్టినా వన్య ప్రాణులను వేటాడినా కఠిన శిక్షలు తప్పవని రానున్న వేసవి కాలంలో రాపూరు రేంజి పరిధిలోని అడవి ప్రాంతానికి ఎటువంటి నష్టం వాటిల్ల కుండా నిప్పు, ముప్పు లేకుండా చూడాలని అందుకు రాపూరు రేంజి పరిధిలోని అటవీ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాల ని రాపూరు అటవీ శాఖ రెంజ్ అధికారి రవీంద్రబాబు తెలిపారు. మంగళవారం ఆయన రాపూరు అటవీశాఖ రేంజి కార్యాలయంలో అటవీశాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.అటవీ ప్రాంతంలో నీటి కొరత ఏర్పడడం వల్లన వన్యప్రాణులు నీటి కోసం జనవాసాల్లోకి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని ప్రతి గ్రామంలో వ్యన్యప్రాణుల వేట, అడవికి నిప్పు పెట్టకుండా దొండోరా ద్వారా ప్రజలకు అవ గాహన కల్పిస్తామన్నారు. అటవీ ప్రాంతంలో నిప్పు నివారణ చర్యల్లో భాగంగా ఫైర్ లైన్స్ తయారు చేస్తున్నామన్నారు. రాపూరు రేంజి పరిధిలో నూత నంగా 63 మంది ఫైర్ వాచర్స్ ను నియమించడం జరిగిందని అటవీ ప్రాంతంలో నిప్పు పడిన ప్రదేశంలో అటవీ శాఖ సిబ్బం దికి వీళ్ళు సహాయ సహకారాలు అందిస్తా రన్నారు. గోను పల్లి, రాపూరు లో రెండు బేస్ క్యాం పుల పరిధిలో 10 మంది సిబ్బం ది నిప్పు నివారణ చర్యలు చేపడు తారన్నారు. అడవికి ఫల సాయం కోసం వెళ్లేవారు ఎవరై నా అడవికి నిప్పు పెడితే అటవీ నేర చట్ట ప్రకారం చర్యలు తీసు కుంటామన్నారు.ఈ కార్యక్ర మంలో అటవీశాఖ డీఆర్వోలు కేవీ ప్రసాద్,బాలాజీ,నాయబ్ రసూల్,రాపూరు ఫ్లయింగ్ స్కా ర్డ్ అధికారులు వరప్రసాద్, శ్రీని వాసులు, జేవీ ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

పక్కనోళ్ల పట్టా భూమిలో మట్టి దొంగలు

- కన్నెత్తి చూడని అధికారులు
- అక్రమార్కులకు అధికార నేతల అభయహస్తం
- అనుమతులు లేవంటున్న మైనింగ్‌శాఖ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పొదలకూరు మొన్నటి వరకు కొండలు, తిప్పలు, ప్రభుత్వ భూముల్లో అక్రమంగా గ్రావెల్ అమ్మకాలు... నిన్న తెలుగు గంగ కాలువల మీద మట్టి దొంగలు.. నేడు పక్కనవారి పట్టా భూముల్లో వారికి తెలియకుండానే గుంతలు కొట్టి మట్టి తరలించిన గ్రావెల్ గజ దొంగలు వీరు. కాదు మట్టి మాయగాళ్ళు.పట్టా భూముల యజమానుల కళ్ళుకప్పి గ్రావెల్ దందా యథేచ్ఛగా సాగిస్తూ కాసుల వర్షం కురిపిస్తున్నారు. ఇక్కడ కనిపిస్తోంది చెరువు అనుకుంటున్నారా! నీరెండిపోయి ఇలా కనిపిస్తోందని భావిస్తున్నారా? అదేమీ కాదు. పట్టణానికి చెందిన ఊకోటి లక్ష్మీ నారాయణ సోదరుడు ఊకోటి సుధాకర్ కి చెందిన ఊకోటి రామయ్య శ్రామిక నగర్ కు సమీపంలోని పట్టా పొలం ఇది. పైన మీరు చూస్తున్న చిత్రం గ్రావెల్ తరలింపు వల్ల ఏర్పడిన గుంతలు. కొందరు అక్రమార్కులు గ్రావెల్ తవ్వగా గోతులు ఏర్పడ్డాయి. ఈ సంఘటనతో కడుపుమండిన ఆ పట్టా భూమి యజమాని తన పొలంలోతనకు తెలియకుండా మట్టి ఎలా తవ్వుతారని, ఆ తవ్విన మట్టిని రియల్ ఎస్టేట్ భూమికి ఎలా తరలిస్తారని ఆ పని చేసిన పట్టణంలోని శ్రీనివాస లేఅవుట్ కు చెందిన ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్ ని నిలదీశాడు. మట్టి దొంగల చేష్టలను, వారు గతంలో చేసిన ఆగడాలను అధికార పార్టీ పెద్దలకు మొరపెట్టుకున్నారు. తప్పును సవరించుకోకుంటే పోలీసు కేసు కూడా పెడతానని హెచ్చరించి నట్లు విశ్వసనీయ సమాచారం.మైనింగ్ నిబంధనలను తుంగలో తొక్కి రాత్రింబవళ్లు పరిమితికి మించి టిప్పర్ల ద్వారా మట్టిని తరలించేస్తున్నారు. పట్టించుకునే అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండటం, నేతల అభయ హస్తంతో, అక్రమార్కులు గ్రావెల్ దందాకు పాల్పడుతున్నారు. వేలాది టన్నులను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దందాలో అధికార నేతల హస్తం బహిరంగ రహస్యమే.రియల్ ఎస్టేట్ వ్యాపారులోని ఒక వర్గం వారి ఆగడాలు రోజురోజుకు పెచ్చు మీరుతున్నాయి. ఇది ఇలావుంటే అక్రమంగా మట్టి తరలించిన వారిపై చర్యలు తీసుకోవడం గానీ.. మైనింగ్‌కు కట్టాల్సిన రాయల్టీని వసూలు చేయడం గానీ జరగలేదు. ఇప్పటికైనా సంబంధితశాఖ అధికారులు మండలంలో జరుగుతున్న మట్టి,గ్రావెల్ అక్రమ తరలింపును కట్టడి చేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.